కథానిక :

కల్యాణ ముడియ

— శ్రీ 'మురళీ కృష్ణ'

ఆఫీసుకు వేళవుతోందన్న ఆదుర్దాతో త్వరత్వరగా వెనుతుండగా, వెనుకనుండి "మూర్తీ!" అన్న పిలుపు విన్పించింది. వెనుకకు తిరిగి 'ఎవరో!' అది చూచేంతలో హడావుడిగా సమీపించాడు గోపాలం..... ఎక్కడినుండో వేగంగా వచ్చినట్లు వగరింపు అద్దె సైకిలు - హాండిల్‌కు బరువుగా వేలాడే సంచి ముఖంపై ఏకధారగా కారుతోన్న చెమట పగలంతటినిన కష్టం...యివన్నీ చూచి, సంగతేమిటన్నట్లు గోపాలం ముఖంలోనికి చూచాను.

"మూర్తీ! వివాహం నిశ్చయమైందోయ్! రాబోయే యిరవైయేడో తారీఖు వుదయం లగ్నం...ఇప్పుడే ప్రేమ్చుకువెళ్ళి శుభలేఖలు అచ్చువేయడానికి ఆర్డరు ఇచ్చివస్తున్నాను." వాక్యానికి వాక్యానికి మధ్య విరామం తీసుకోకుండా వేగంగా రెండు క్షణాలలో విషయం చెప్పాడు.

"ఏమిటి!...నీ పెళ్ళేనా గోపాలం?" స్వగతంగా అనుకోవలసిన ప్రశ్నను బహిరంగంగానే అనేసాను పొరబాటుగా, అలా అడిగినందుకు వెంటనే నాలిక కరుచుకొని బాధ పడ్డానుకూడా, అయినా అదేమీ పట్టించుకొనే స్థితిలోలేదు గోపాలం, స్విచ్‌ఆన్ చేసిన సైరన్‌లా ఏకధాటిగా చెప్పుకు పోతున్నాడు...

"అదేనోయ్! క్రికెటంనెలలో నేను తెనాలివెళ్ళి చూచితాలా? ఆ సంబంధమే! అమ్మాయి తండ్రి రిటైర్డు స్కూలుమాస్టరు. పెద్దగా ఆస్తీ, అంతస్తూ లేకపోయినా భోజనానికి యిబ్బందిలేదు. ముగ్గురు అమ్మాయిలలో తనదే ఆఖరుది, అమ్మాయికి వున్నఒక్క అన్నయ్య మనలాగే ప్రభుత్వానికి రెక్కలమ్మి కాలక్షేపంచేస్తున్నాడు. ఏదో మనకు తగ్గ సంబంధం! ఆలస్యంచేస్తే పై నెలలో నుముహూర్తాలులేవని త్వరలోనే అగ్నిం స్థిరం చేశాడు...ఏమంటావ్?"

ఏమని జవాబివ్వాలో తోచలేదు. కాని 'ఏమంటావ్?' అని చివర ప్రశ్నార్థకంగా అడిగాడు కాబట్టి ఏదో సమాధానం చెప్పాలి.

"చాలా సంతోషంగా వుంది గోపాలం! సైహార్టీ విషెస్!" మనసులోని మాటను పైకి చెప్పాను.

"వస్తానోయ్! ఇంకా చాలా పనివుంది. అన్ని పనులకు తిరిగి చేయడానికి అయిన వాళ్ళంటూ ఎవరూ లేకుగా. నేనే స్వయంగా తిరిగి సమకూర్చుకోవాలి. కాదంటే నీలాంటి ఆప్తమిత్రులు వుండనే వున్నారుగా!"

"అలాగే గోపాలం! నా చేతనైన సహాయం తప్పక చేస్తాను. ఎలా వుపయోగించుకొన్నా సరే!" మనస్ఫూర్తిగా మాట యిచ్చాను.

"ఆఫీసుకు టైమయినట్లుంది పెళ్ళి రామూర్తీ! మళ్ళీ సాయంత్రం కలుస్తాను... ఆ! అన్నట్టు—మరో సంగతి. ఓ నెల రోజులు నెలవు పెడుతూ లీవు లెటర్ పంపాను. ఎస్టాబ్లిషమెంట్ యు. డి. తో ఓముక్క చెప్పు" అంటూ నాసమాధానానికి నా ఎదుట చూడకుండా, ఎంత వేగంగా వచ్చాడో అంత వేగంతో సైకిల్ ఎక్కి దూసుకు వెళ్ళాడు గోపాలం.

ఆతడినిగూర్చి ఆలోచిస్తూనే ఆఫీసు చేరి సీట్లో కూర్చొన్నాను. ఓ నిమిషాలు గడిచాయో లేదో సాయంత్రం కలుస్తానని చెప్పి వెళ్ళిపోయాడు గోపాలం. ఆతనిని మాటలతో బాధపెట్టి తద్వారా మానసికానందం పొందే లోకం ప్రవర్తన వలన గోపాలం మరీ దిగజారిపోయాడు

పోనీ యీ ప్రయత్నమైనా భగవదనుగ్రహంవల్ల ఏర్పాటుకనుక రాకుండా నిర్విఘ్నంగా సాగితే, గోపాలం ఓ ఇంటివాడవుతాడు కదా! అని ఆశించవలసిన మిత్రులు "తనూరి ఏం జరుగుతుందో చూద్దాం" అనీ, "ఇదీ అయినప్పటికి చూద్దాంలే" అనీ మాట్లాడుతూ వినేవారికి వారిలోని మానవత్వం మీద నాకు నమ్మకం పోయింది. పైపెచ్చు అసహ్యం వేసింది.

మూడు రోజులు గడిచాయి. గోపాలం రెండు మూడు సార్లు వచ్చి పెండ్లి పనులను గురించి మాట్లాడి వెళ్ళాడు. ఆతడికి యిచ్చిన మాట ప్రకారం చేతనయినంత సహాయం చేశాను.

పెండ్లి నాలుగురోజులుండనగా. ఓ సాయంత్రం హడావుడిగా వచ్చాడు గోపాలం. కూర్చోనున్నాడు. గదిలో ఓ మూలకై వున్న ట్రంకుమీద కూర్చుంటూ జేబులోనుండి ఓ పుత్రకం తీసియిచ్చాడు. తదనంతరం నా సంజ్ఞ చేస్తూ, ఉత్తరం తీసుకొని, చదివాను...

"శ్రీయుతులు గోపాలకృష్ణగారికి —

మీకీ పుత్రకం వ్రాసే సాహసం చేసినందుకు మన్నించండి. గత్యంతరం లేని పరిస్థితుల ప్రాబల్యం నన్నీ సాహసానికి ప్రోత్సహించాయి.

'మనవు'గా నా యిష్టాయిష్టాలు సంప్రదింపని మా నాన్నగారు, మీతో నిశ్చయించిన మన వివాహం నాలుగు రోజులలో జరుగబోతోంది. ఇది యిద్దరికీ సంబంధించినజీవిత సమస్య కాబట్టి, ముందుగా నా మనసులోని మాట వ్రాయ వలసి వచ్చింది. అన్యథా భావించవ పద్దని కోరుతున్నాను. చిన్న తనం నుండి నాకు మా బావ (అత్తయ్య కొడుకు) మీద అభిమానం. ఆతడికీ నా మీద అభిమాన వాత్సల్యం ఏర్పడి — వయసుతో బాటు యిద్దరిలోనూ ఆ భావము పెరిగి పెద్దదయింది. నవలా పరిభాషలో చెప్పాలంటే, మే మిద్దరం ఒకరి నొకరు ప్రేమించుకొన్నామనే చెప్పాలి. కాని మా బావతో నా వివాహం జరిపించేందుకు మా నాన్నగారి కిష్టం లేదు. ఆతనిని తప్ప మరొకరిని పెండ్లి చేసుకోవడం నాకిష్టం లేదు. ఎందుచేతనంటే మనసు లేని మనుషు తీరిజాన్ని బాధామయం చేస్తుందే తప్ప సుఖాన్నివ్వలేదు కనుక.

వివాహం నిశ్చయించిన నాటినుండీ నా ఆసమ్మతిని ఎన్నోవిధాల తెలియజేశాను. కాని నామాట బడిసిమముండుకాధారవం అయింది. నా పరిస్థితి ఎలాంటిదో మీరు వూహించుకోగలరు. తమరి, ఏం చేయగలరో, ఎలా చేస్తారో నన్నది మీ నిర్ణయానికి వదిలి పెడుతున్నాను. కాని నేనిలా పుత్రకం వ్రాయనని, తద్వారా మీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలియచేయవద్దని ప్రార్థిస్తున్నాను.

నేను వ్రాసిన యీ పుత్రకం విషయం మరొకరికి తెలుసుక, మనలోనే అణిగి పోయేట్లు చేయడం మీమంచితనంపై ఆధార పడివుంది.

మన్నించవని నమస్కరిస్తూ,

కృతజ్ఞతతో—

—ఆనందతి"

ఉత్తరం చదివి. గోపాలం చేతికిస్తూ, "ఏంచేయ దల్చుకొన్నావు గోపాలం?" అని ప్రశ్నించాను.

"చేసేదు కేముంది? ఆవిడ కేమాత్రం మనసులేని యీ పెండ్లిజరిగినంత మాత్రాన యిద్దరం సుఖపడబోయేది లేదుకదా! కారణాంతరాలవలన వివాహం రద్దుచేసుకోవలసి వచ్చిందని వాళ్ళకు తెలియచేస్తాను" నిబ్బరంగా జవాబిచ్చాడు గోపాలం.

"మరి ఆవిడ వుత్తరం చివరిపేరాలో—"

"లేదులే మూర్తీ! ఆ విషయం ఎంత మాత్రం వ్రాయను. ఆ ప్రమాదపు కాబట్టి నీకుమాత్రం తెలియజేశాను ... ఏవో కొన్ని అనుకొని అవాంతరాలవల్ల మనమూలకంగానే పెండ్లి ఆగిపోయే పరిస్థితి యేర్పడిందని నింద నాపైనే వేసుకోంటాను. ఆవిడనైనా జీవితంలో ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకొని సుఖపడనీ!"

పేలవంగా చిరునవ్వు నవ్వాడు. కాని ఆ నవ్వు వెనుకగల బాధ స్పష్టంగా కన్పించింది.

"....."

"నీ అభిప్రాయమేమిటి మూర్తీ?"

"మరి పేరే ఏముంది గోపాలం! నీవు చెప్పినట్లు చేయడమే కర్తవ్యం. నిజంగా నీమంచి తనాన్ని ఎలా మెచ్చుకోవాలో తెలియకుండా వుంది!" వెకిలానంటూ లేచాడు గోపాలం.

"వెళుతాను మూర్తీ! పోస్టాఫీసుకు వెళ్ళి రిజిస్టరీ యీ వ్రాతలు తెలియజేస్తాను. రేపు వివరంగా వుత్తరం వ్రాయవచ్చు.....నిర్ణయం తీసుకొన్న తర్వాత ఆలస్యం చేయడం అనవసరం..." అంటూ పడిపడిగా అంగలేస్తూ వెళ్ళిపోయాడు గోపాలం. అపలేక పోయాను .....తత్ఫలితం బి. ఏ. తప్పటం

ఆ తర్వాత దాదాపు రెండుసంవత్సరాలు గోపాలం యెక్కడుండునదీ తెలియలేదు. ఆ మధ్యకాలంలో అప్పుడప్పుడూ కొన్నాళ్ళ బాటు రెండుపరీక్షలకోసం చదివాడు. సుమారు ఓ సంవత్సరం క్రితం మా ఆఫీసులోనే క్లార్కుగా చేరాడు. పూర్వపరిచయమున్న మా యిద్దరి మధ్య మళ్ళీ స్నేహం చిగురించి, నానాటికి పెరిగింది.

కాలేజీలో తమ పుకొనే వస్తు తెలా వుండేవాడో - తర్వాత ఉద్యోగ జీవితం సాగిస్తున్నప్పుడు కూడా అలాగే వుండేవాడు గోపాలం. అమాయకుడు, భోళావనిషి - అవసరం మూలాన, ఆ ఫీసులోని కోటీశ్వరుడూ గోపాలంలోని ప్రకృత సౌర్యాన్ని తన్నిచూచి, వేళాకోళం పట్టించేవాడు సమయం దొరికినపుడెల్లా.

కొంతకాలం గడిచింది...జీవితంలో స్థిరపడిన గోపాలాన్ని ఓయింటివాడిని చేయాలన్న వుద్దేశ్యంతో గోపాలం తల్లి అక్కడా ఇక్కడా సంబంధాలు విచారించి, చివరకోటీ పనుపు నిశ్చయించింది. ఉయ్యూరుకు సమీపంగా వున్న ఓ చిన్న పల్లెలోని బడిపంతులు కుమార్తె వధువు. కులమూ గోత్రమూ చూచుకొని, తాంబూలాలు పుచ్చుకొన్నారు. ...

గోపాలం చాలా అట్టహాసంగా, బాహుకుల మించిన పరిధిలో, పత్రికలచుట్టు వేయించి పంచిపెట్టాడు, పెండ్లి ప్రయత్నాలు ఒకవైపు వెంట సరోకటి జరిగాయి.

అమాయకుడైన గోపాలం జీవితాన్ని వంగదొని, ఆతడిని సరిగా నడిపించేందుకు భగవన్నామని రాలోతోంటిదా! — అని మిత్రులు సంతోషించారు ... కాని ఆ పెండ్లి జరగలేదు. పెండ్లి తెంపుకోవలసి వచ్చినప్పుడు తల్లి "రాధాగోపాలం" అని పిలిచి, ఆతడు బాధ పడితే, తాము మసీ మసి నవ్వులు నవ్వుకొనేవారు..... ఈ సంఘటనతో గోపాలం చాలా దిగజారిపోయేవాడు, దాదాపు నెల రోజులలో జరుగబోయే యూనివర్సిటీ పరీక్షల కతడే మాత్రం శ్రద్ధగా చదవలేకపోయాడు .....తత్ఫలితం బి. ఏ. తప్పటం

ఆ తర్వాత